# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 18-07-2025** **సమయం : 1.20 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఆత్మనిర్భర్ భారత్ కు ఐఎన్ఎస్ నిస్తార్ ప్రతీకగా నిలుస్తుందని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ అన్నారు.**

2. **అమరావతిలో ఈ రోజు జరిగిన గ్రీన్ హైడ్రోజన్ సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు.**

3. **రాష్ట్రంలోని నగరపాలక సంస్థల్లో వ్యర్థాల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు.**

4. **ఉత్తరాంధ్ర నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రాధ్యానిస్తోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.**

==========================

ఆత్మనిర్భర్ భారత్ కు ఐఎన్ఎస్ నిస్తార్ ప్రతీకగా నిలుస్తుందని కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్ అన్నారు. విశాఖపట్నంలోని తూర్పు నావికాదళ తీరంలో ఐఎన్ఎస్ నిస్తార్ కేంద్రమంత్రి ఈ రోజు జాతికి అంకితం చేశారు. అనంతరం సంజయ్ సేథ్ మాట్లాడుతూ, స్థానిక పరిశ్రమల భాగస్వామ్యంతో, స్వదేశీ పరిజ్ఞానంతో ఐఎన్ఎస్ నిస్తార్ తయారైందని ఇది మేక్ ఇన్ ఇండియాకు నిదర్శనమని తెలిపారు. 2047 వికసిత్ భారత్ కు అనుగుణంగా కేంద్రప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొంటూ,

వాయిస్ 29 సెకన్లు

---

అమరావతిలో ఈ రోజు గ్రీన్ హైడ్రోజన్ సదస్సు-2025 జరుగుతోంది. అమరావతిలోని ఒక ప్రయివేట్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న ఈ సదస్సులో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. అలాగే కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు నీతిఆయోగ్ సభ్యులు వీకే సారస్వత్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్, జర్మనీ, నెదర్లాండ్స్ దేశాల నుంచి పలువురు గ్రీన్ హైడ్రోజన్ సంస్థల ప్రతినిధులు పాల్గొని గ్రీన్ హైడ్రోజన్ ఉత్పాదకత, వినియోగాలపై విస్తృత స్థాయి చర్చ జరిపారు.

---

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు తిరుపతిలో నిర్వహించే స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్నారని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ తెలిపారు.

రేణిగుంట విమానాశ్రయంలో ఈ మేరకు ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో కలిసి ఈ రోజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేపు ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి తిరుపతిలో నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. , అనంతరం ప్రజా వేదికసభలో పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

---------------------------

రాష్ట్రంలోని నగరపాలక సంస్థల్లో వ్యర్థాల నిర్వహణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ అన్నారు. అనంతపురం నగరంలో పర్యటించిన మంత్రి ఈ రోజు పలు అభివృద్ధి కార్యక్రమాలకు. శంకుస్థాపన చేశారు. అనంతరం గుత్తి రోడ్డులో వున్న డంపింగ్ యార్డ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాసెసింగ్ యూనిట్ ను ఆయన ప్రారంభించారు. . ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ,

వాయిస్ 30 సెకన్లు

---------------------------

దేశ ఆర్థిక వృద్ధి , విధానాల రూపకల్పనలో గణాంకాల కార్యాలయం కీలక పాత్ర పోషిస్తుందని జాతీయ గణాంక సంస్థ విజయవాడ ప్రాంత డిప్యూటీ డైరెక్టర్ జనరల్ డి. సతీష్ అన్నారు. జాతీయ గణాంక సంస్థ స్థాపించి 75 సంవత్సరాలు పూరైన సందర్భంగా విజయవాడలో ఈ రోజు విద్యార్థులకు రాష్ట్ర వ్యాప్త క్విజ్ పోటీ అన్వేష్ 2.0 తుది పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ, ఆర్థిక ప్రణాళిక, దేశ అభివృద్ధికి విధాన రూపకల్పనలో గణాంకాల పాత్ర, ప్రాముఖ్యతపై యువతకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగా క్విజ్ పోటీలో రాష్ట్ర వ్యాప్తంగా 44 కళాశాల నుండి 2800 మంది విద్యార్థులు పాల్గొన్నారని చెప్పారు.

---------------------------

ఉత్తరాంధ్ర నీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం ప్రాధ్యానిస్తోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. విశాఖపట్నంలోని భీమిలిలో నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో మంత్రి ఈ రోజు పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ, పోలవరం డయాఫ్రమ్ వాల్ ను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామని చెప్పారు. పోలవరం కుడి కాలువ ద్వారా ఉత్తరాంధ్రకు నీటిని తీసుకువచ్చేందుకు చర్యలు తీస్కుంటున్నామని మంత్రి తెలియజేస్తూ,

వాయిస్ 30 సెకన్లు

---------------------------

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ పార్టీ సమావేశం ఈ రోజు జరగనుంది. గుంటూరు జిల్లా ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ రోజు మధ్యాహ్నం సమావేశం జరుగుతుందని పార్టీ వర్గాలు తెలిపాయి. ఈ నెల 21వ తేదీ నుంచి పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జరగనున్న నేపథ్యంలో సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, సమస్యలపై పార్టీ పార్లమెంట్ సభ్యులతో ముఖ్యమంత్రి చర్చించనున్నారు.

---------------------------

స్వచ్ఛ సర్వేక్షన్ 2024-25 పురస్కారాల్లో చెత్త రహిత నగరం- జి.ఎఫ్.సి విభాగంలో చిత్తూరు నగరం

మొదటిసారి స్టార్ రేటింగ్ సాధించిందని చిత్తూరు నగరపాలక సంస్థ కమీషనర్ నరసింహ ప్రసాద్ తెలిపారు. చిత్తూరులో ఈ రోజు ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ, చిత్తూరు నగరపాలక సంస్థ గార్బేజ్ ఫ్రీ సిటీ విభాగంలో జాతీయస్థాయిలో 273 వ స్థానం, రాష్ట్ర స్థాయిలో 8వ స్థానంలో నిలిచిందని చెప్పారు.

వాయిస్ 29 సెకన్లు

---------------------------

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని భావాలను ఆకాశవాణి ద్వారా దేశ ప్రజలతో పంచుకునే "మన్ కీ బాత్" మనసులోని మాట కార్యక్రమం 124వ సంచిక ఈనెల 27వ తేదీ ఆదివారం ప్రసారమవుతుంది."మన్ కీ బాత్" కార్యక్రమానికి ప్రజలు తమ సూచనలు అందించాలని ప్రధానమంత్రి కోరారు. ప్రజలు తమ స్వర సందేశాలను 1800 11 7800 నెంబర్‌కు ఈనెల 25వ తేదీ సాయంకాలం వరకు పంపవచ్చు.

---------------------------

రాష్ట్రంలో అక్రమణకు గురైన దేవాదాయశాఖ భూములపై చర్యలు తీసుకుంటామని ఆ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ప్రకాశం జిల్లా కనిగిరిలో విజయమార్తాండేశ్వరస్వామి దేవస్థానం గదుల నిర్మాణానికి స్థానిక శాసనసభ్యులు ఉగ్రనరసింహారెడ్డితో కలిసి ఆయన నిన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో దేవాదాయ శాఖకు చెందిన ఒక లక్ష 8 వేల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయని తెలిపారు. అక్రమిత దేవాలయ భూములను జిల్లా కలెక్టర్లు చట్టపరంగా స్వాధీనం చేసుకోవాలని మంత్రి సూచించారు.

---------------------------

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఈ రోజు నష్టాలలో కొనసాగుతున్నాయి. మధ్యాహ్నం ఒంటిగంట సమయానికి సెన్సెక్స్ 590 పాయింట్ల నష్టంతో 81 వేల 668 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 159 పాయింట్ల నష్టంతో 24 వేల 951 వద్ద ట్రేడవుతోంది.

---------------------------

రాష్ట్రం మీదుగా దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి, పశ్చిమ దిశగా గాలులు వీస్తున్నాయని అమరావతి వాతావరణం కేంద్రం తెలిపింది. వీటి ఫలితంగా రాష్ట్రం లోని కోస్తా జిల్లాల్లో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు అనేక చోట్ల కురిసే అవకాశముందని పేర్కొంది. రాష్ట్రంలోని వాతావరణ పరిస్థితుల గురించి వాతావరణ శాఖ అధికారి బి. శేఖర్ తెలియజేస్తూ...

వాయిస్ 20 సెకన్లు

=====================